# ECHO OF HIS CALL

## ప్రతిధ్వనించు పిలుపు

TELUGU

REACHING NATIONS

*India's National Spiritual Newspaper*

₹ 10/-

Published monthly in ENGLISH, TAMIL, MALAYALAM, TELUGU, HINDI, KANNADA, MARATHI, BENGALI, GUJARATI, ODIYA, ASSAMESE, PUNJABI, NEPALI, URDU, SINHALA & AFRIKAN

Editor : S. SAM SELVA RAJ | 16 Languages | Associate Editor: Bro. N. Mohan Babu

Vol. XXVIII | MARCH 2023 | NO. 04




**పరిశుద్ధ గ్రంథము**
**దయతో ఈ వాక్యభాగమును**
**కంఠస్థము చేయండి**
**దేవుని స్తుతించుడి!**
**- కీర్తనలు 66 : 12-20**

12. నరులు మా నెత్తిమీద ఎక్కునట్లు చేసితివి
మేము నిప్పులలోను నీళ్లలోను పడితిమి
అయినను నీవు సమృద్ధిగలచోటికి మమ్ము రప్పించియున్నావు.
13. దహనబలులను తీసికొని నేను నీ మందిరములోనికి వచ్చెదను.
14. నాకు శ్రమ కలిగినప్పుడు
నా పెదవులు పలికిన మ్రొక్కుబడులను
నా నోరు వచించిన మ్రొక్కుబడులను నేను నీకు చెల్లించెదను.
15. పొట్టేళ్లను ధూపమును క్రొవ్విన గొఱ్ఱెలను తీసికొని
నీకు దహనబలులు అర్పించెదను.
ఎద్దులను పోతుమేకలను అర్పించెదను.
16. దేవునియందు భయభక్తులుగలవారలారా, మీరందరు వచ్చి
ఆలకించుడి ఆయన నా కొరకు చేసిన కార్యములను నేను
వినిపించెదను.
17. ఆయనకు నేను మొఱ్ఱపెట్టితిని
అప్పుడే నా నోట శ్రేష్ఠమైన కీర్తన యుండెను.
18. నా హృదయములో నేను పాపమును లక్ష్యము చేసిన యెడల
ప్రభువు నా మనవి వినకపోవును.
19. నిశ్చయముగా దేవుడు నా మనవి అంగీకరించియున్నాడు
ఆయన నా విజ్ఞాపన ఆలకించియున్నాడు
20. దేవుడు నా ప్రార్థనను త్రోసివేయలేదు
నా యొద్దనుండి తన కృపను తొలగింపలేదు,
ఆయన సన్నుతింపబడును గాక.

# మీ దు:ఖము సంతోషముగా మారును!

(యోహాను 16 : 20.)

**YOUR SORROW WILL BE TURNED INTO JOY!**

ప్రధాన సంఘమునకు పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారిచేత ఇవ్వబడిన వర్తమానము

మీ దు:ఖము సంతోషముగా మారును! మీ దు:ఖములు మరియు కన్నీళ్లు తుడిచిపెట్టబడతాయి, కుమారుడా, దిగులుపడవద్దు, కుమార్తె దిగులుపడవద్దు, మన యేసు మిమ్ములను విడిచిపెట్టడు. గతమును గూర్చి ఆలోచిస్తు అధైర్యపడవద్దు, గడచిపోయిన గతమును మరచిపొమ్ము దేవుడు నూతన కార్యమును చేయును, మీరు దానిని నేడు చూతురు, నేడే దానిని చూతురు! అధైర్యపడవద్దు, అవును, అధైర్యపడవద్దు, మన ప్రభువైన దేవుడు మిమ్ములను మరచిపోడు. దేవుడు విరిగిన హృదయమును స్వస్థపరచును, గాయపరచబడిన వారికి ఆయన సహాయము చేయును, గాయయములన్నిటిని కట్టును, మన కన్నీళ్లను తుడుచును, అవును, ఆయన మీ కన్నీళ్లను తుడుచును, అధైర్యపడవద్దు, దిగులుపడవద్దు, దేవుడు మిమ్మును మరచిపోడు.

మీ శక్తికి మించి మీరు శోధింపబడునట్లుగా ఆయన మిమ్మును శోధింపబడనియ్యడు, కావలసిన శక్తిని అనుగ్రహించును, ఆయన తప్పించుకొను మార్గమును కూడ అనుగ్రహించును, అవును, తప్పించుకొను మార్గమును అనుగ్రహించును! అధైర్యపడవద్దు, దిగులుపడవద్దు, ఆయన మిమ్ములను మరచిపోడు.

-ఎఫ్ఆర్. యస్. జె. బెర్కమాన్స్

ఇది దేవుడు మీకిచ్చుచున్న దైవ వర్తమానము! ...... తరువాయి భాగము 2వ పేజిలో




ప్రతిధ్వనించు పిలుపు

5 నిమిషముల వర్తమానము!!

## యూట్యూబ్ క్రిస్టియన్ ఛానెల్!

ఇంగ్లీషు, హిందీ, తమిళ్ మరియు తెలుగు

ప్రతి దినము- ఉదయము 5 గంటలకు.

తమిళ్ ఆదివారపు కార్యక్రమము- ఉదయము 8 : 30 నిమిషములకు.

పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారితో కలసి ప్రార్థించు అవకాశమును మీరు పొందుకొందురు!

ECHO OF HIS CALL - (1969-2019 GOLDEN JUBILEE YEAR)

REACHING NATIONS



## *from your dearly beloved brother...*



### మా మిషన్ విధానము

ఆది అపొస్తలుల మరియు పూర్వీకుల బోధనలను ఎటువంటి మార్పు లేకుండ ప్రస్తుత తరమునకు మేము పూర్తి వివరణలతో బోధింపబద్ధులమైయున్నాము. ఇది అవసరమైన గడియయై ఉన్నది.

**CHIEF EDITOR**
Angeline Selvakumari Henry, M.A., M.Ed.

**MANAGING EDITOR**
Pastor Alex Samson Sam, B.Th., M.Div.

**ADMINISTRATION**
Bro. N. Prakasam, M.A., General Manager

**EDITORIAL BOARD**
Sis. Jesy Veena Sam
Sis. Serena Bevin, M.A., M.Phil., B.Ed.
Dr. A. Richard Samuel, M.A., Ph.D.
Rev. Dr. K.R. Rajasekaran

**EDITOR, PUBLISHER & PRINTER**
Pastor S. SAM SELVA RAJ
Echo of His Call Printers
10, Mohammed Abdullah 2nd Street,
Chepauk, Chennai- 600 005, India.
Phone : (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766
Cell : (+91) 98410 71852, 95661 31858

**CORE LEADERS**
Bro. K. Puratchivendan
Bro. A. Edward Durai
Bro. A. Alvin
Bro. K. Abraham
Sis. Dhanalakshmi Chinnaiah

**E.mail ID**
sam@echoofhiscall.org
biblecor@yahoo.co.in

**WEBSITES**
www.echoofhiscall.org
www.stpaulsmatriculation.com

**YOUTUBE CHANNEL**
Echo of His Call

## యెహూవా నా కాపరి, నాకు లేమి కలుగదు

– కీర్తనలు 23 : 1.

ప్రభువునందు ప్రియులారా,

మన ప్రభువు మరియు రక్షకుడైన యేసుక్రీస్తు నామములో మీకు మేము ప్రేమపూర్వకముగా శుభములు తెలియజేయుచున్నాము.

మా పత్రికయైన ప్రతిధ్వనించు పిలుపు ద్వార దేవుని ఆశీర్వాదములను పొందుకొనిన ప్రజలందరిని బట్టి మన ప్రభువైన దేవుడిని మేము మహిమపరచుచున్నాను. మన ప్రభువుల ప్రభువును మేము స్తుతించుచున్నాము ఏలయనగా మేము నూతనముగా ప్రారంభము చేసిన యూట్యూబ్ ఛానెల్‌నందు తెల్లవారుజామున ప్రచారము చేయుచున్న 5 నిమిషముల వర్తమానమును విని మీరు ఆశీర్వదించబడ్డారని మేము తెలుసుకున్నాము. మేము చేయగలిగినదానిని మేము చేయుటను బట్టి మీరు ఫలితములను అనుభవించుదురు.

దినములు గడుచుకొలది, ప్రభువు పరిచర్య అభివృద్ధి చెందును. ప్రజలు ఎంతగానో ఆశీర్వదింపబడుదురు. అయితే మేము తొలి సంఘములోని అపొస్తలులకు సంభవించిన కష్టములను మరియు ఇబ్బందులనే అనుభవించుచున్నాము. మేము పలురకములైన పరిచర్యలద్వార మరియు సువార్త ద్వార సాతాను దుర్గములను పడగొట్టుచుండగా, దయ్యము కోపపడుతుంది అనే విషయములో ఆశ్యర్యపడవలసిన అక్కరలేదు.

అయితే మేము నిరుత్సాహపడటము లేదు. ఎటువంటి రాజీలేకుండ మన పితరులు మరియు మొదటి అపొస్తలులుచేత బోధించబడిన సిద్ధాంతములనే ప్రకటించుదుము మరియు బోధించుదుము. మీరు మా కొరకు ప్రార్థన చేయాలని మనవి చేయుచున్నాను. సాధ్యమైన మార్గములో మాకు సహాయము చేయుటకు మీరు ముందుకు రావలని మేము ఆహ్వానించుచున్నాము. మాకు మీ సహకారము మరియు సహవాసము కావలయును. మేము ఈ నెలలో మరియు రాబోవు నెలలలో విస్తారముగా ప్రయాణము చేయబోవుచున్నాము కాబట్టి మీ ప్రార్థనలలో దయచేసి జ్ఞాపకము చేసుకొనుము. ఆత్మలకొరకు నిజమైన భారముతో చేయు పరిచర్య మార్గము చాలా కష్టమైనది. దేవుని సేవకులలో అనేకమంది కుటుంబ సభ్యులు అనేక విధములుగా రోగులైయున్నారు. మేము మీ ప్రార్థనలు మరియు ప్రేమచేత ఆదరించబడ్డాము.

మేము మీ నుండి ఉత్తరములను మరియు సలహాలను ఎదురుచూచుచున్నాము. మేము కూడ మీ కొరకు ప్రార్థన చేయుచున్నాము. అంతేకాకుండ, మేము మీ ప్రార్థన మనవులను దేవుని సన్నిధికి నిజముగా తీసుకొని వెళ్లి మీ కొరకు ప్రార్థన చేయుచున్నాము. మేము దేవుని ప్రేమతో మిమ్ములను ప్రేమించుచున్నాము. వారి నిరంతర కానుకలతో నిరంతరము మాకు సహాయము చేయుచున్న మా ప్రియులందరికి ప్రభువు ప్రతిఫలమును అనుగ్రహించునుగాక! ఆమేన్

క్రీస్తుయేసునందు మీ సేవకులు,

పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ మరియు అలెక్స్ శ్యాంసన్ శ్యామ్
(+91) 98412 71858 / 98410 71858,
E.mail : samselvaraj333@gmail.com

1వ పేజి తరువాయి భాగము

గత కొన్ని దినములలో, నేను అనేక దేశాల ప్రజలను కలుసుకొను అవకాశమును పొందుకున్నాను. వారిలో నేను విద్వాంసులను, ముఖ్యమైన వైద్యులను, ప్రముఖ రాజకీయనాయకులను, అధికారులను, పారిశ్రామికవేత్తలను, ధనవంతులైన ప్రజలను, సలహాదారులను, సాధారణ మరియు మధ్య తరగతి ప్రజలను, తక్కువగా చదువుకున్నవారిని, దేవుని భయము ఉన్నవారిని మరియు దేవునియందు విశ్వాసముంచనివారిని, విద్యార్థులను, టూరిస్టులను, యాత్రికులను, వ్యాపారవేత్తలను, నటులను, రచయితలను, విశ్వాసులుగా పిలువబడువారిని మరియు దేవుని సేవకులు అను మొదలగువారిని కలుసుకున్నాను.

Our Ministries: ECHO OF HIS CALL Monthly Magazines (16 languages) BIBLECOR - Postal Courses (3 languages) Media Ministry Online Courses Theological Correspondence Courses (2 languages) Church Planting Nehemiah Bible Colleges Gospel Printing Press Great Commission Partners St. Paul's Matriculation School Crusades Community Development

నేను ఒక మార్గము లేక మరొక మార్గములో ప్రజలకు ఎదురగు వివిధములైన కష్టములను లేక ఇబ్బందులను గురించి విన్నాను. ఇందునుబట్టియే ప్రజలు దేవుడిని వెదకుచు అనేక యాత్ర కేంద్రములను దర్శించుదురు.

కొంతమంది భక్తిగల ప్రజలు కొన్నిసార్లు వారికి తెలియని విషయాలు చేయుదురు. అనేక పవిత్ర కేంద్రములను దర్శించుటకు అనేక దినములు కొందరు తపస్సు చేయుదురు. అయితే వారు బయలుదేరకమునుపు, వారి కొరకు ప్రార్థన చేయమని మమ్ములను దర్శించుదురు. నేను వారిని తక్కువ చేసి చూడను మరియు ఎగతాళి చేయను. అయితే వారిలో శూన్యతను మరియు మనవిని చూస్తున్నాము. మంచి ప్రజలకు, వారి సాంప్రదాయము మరియు సంస్కృతి నిజమైన విమోచన పొందుకొనుటకు అడ్డుబండగా ఉన్నాయి.

ఈ లోకము కష్టములు మరియు అల్లకల్లోలములతో నిండియున్నది, కొంతమంది ప్రజలు దేవుని రాజ్యము మరియు దాని విస్తరణ గురించి ఆలోచిస్తు, లోకపు అలవాట్లు మరియు సాంప్రదాయములనుండి వారిని వారు ప్రత్యేకపరచుకొని సమాధానము మరియు సంతోషముతో వారి పవిత్రతను కాపాడుకొనుచు జీవించుచున్నారు. దీనికి గల కారణము ఏమిటి? ఇది మన ప్రభువైన యేసుక్రీస్తు యొక్క పునరుత్థానపు శక్తి, సాధారణ ప్రజల జీవితములలో కూడ పనిచేయుచున్నది. ప్రతి ఒక్కరు ఈ అనుభవమును కలిగియుండాలి.


ఒక వ్యక్తిలోనికి యేసుక్రీస్తుయొక్క పునరుత్థానపు శక్తి ఎప్పుడైతే వస్తుందో, అప్పుడు ప్రయోజనము లేని వ్యక్తి కూడ చాలా ప్రయోజనకరమైన వ్యక్తిగా మార్పుచెందుతాడు. ధీర్ఘకాలికముగా అనారోగ్యముతో ఉన్న వ్యక్తి జీవితములోనికి ఈ శక్తి ప్రవేశించినట్లయితే, అతని వ్యాధి పారిపోవును! నాయందు విశ్వాసముంచువాడు చనిపోయినను బ్రదుకును అని యేసుక్రీస్తు యోహాను సువార్త 11 : 25వ వచనములో చెప్పారు. వ్యక్తి యొక్క అవయము పనిచేయనప్పటికి, ఎప్పుడైతే అతడు యేసుక్రీస్తును తన స్వంత రక్షకునిగా అంగీకరిస్తాడో మరియు ఆయన దేవుని కుమారుడని విశ్వసించి మారుమనస్సును పొందుతాడో, అప్పుడు అతడు ప్రభువు యొక్క ఆసాధారణమైన స్వస్థతను పొందుకుంటాడు మరియు అతడు సాధారణమైన వ్యక్తిగా జీవించగలడు.

## లాజరు మరియు యేసుక్రీస్తు!

యేసుక్రీస్తు స్నేహితుడైన లాజరు చనిపోయాడు. అయితే ప్రభువైన యేసుక్రీస్తు మరణమునుండి లాజరును లేపాడు. ఏది ఏమైనా, ముసలి వయస్సు కారణమున అతడు తరువాత చనిపోయియుండవచ్చును. అయితే, ప్రభువైన యేసుక్రీస్తు అనగా సిలువలో చనిపోయిన యేసుక్రీస్తు, మూడవదినమున సమాధిలోనుండి తిరిగిలేచాడు, మరల చనిపోలేదు! దేవుని అవతారమని చెప్పుకొనువారు చనిపోవుచున్నారు. వారు ఎక్కడైతే సమాధి చేయబడియున్నారో అక్కడ వారి సమాధులు మూయబడే యున్నాయి. అయితే ప్రభువైన యేసుక్రీస్తు సమాధి ఇంకను తెరవబడియున్నది. ఇది చారిత్రాత్మకముగా ఋజువుచేయబడిన సంఘటన.

రోమా అధికారులు మరియు దేవాలయపు అధికారులు పూర్తిగా యేసుయొక్క సమాధికి భద్రతను ఇచ్చారు. బైబిల్ సెలవిచ్చునదేమనగా. వారు వెళ్లి కావలివారిని కూడ ఉంచుకొని, రాతికి ముద్రవేసి సమాధిని భద్రముచేసిరి మత్తయి 27 : 66 అయితే ప్రభువైన యేసుక్రీస్తు మాడవదినమున తిరిగి లేచాడు ( మత్తయి 28 : 1-8).

మగ్ధలేనే మరియు మరొక మరియ విశ్రాంతిదినము తరువాత వారములో మొదటి దినమైన ఆదివారమున సమాధిని చూచుటకు వెళ్లారు. నేను మూడవదినమున తిరిగి లేస్తానని తన శిష్యులకు చెప్పినప్పటికి అనగా తనతో మూడు సంవత్సరముల ఆరు నెలలు ఉన్నప్పటికి మరియు పరిచర్య చేసినప్పటికి, వారు వారి గృహములలో ఉండిపోయారు. ప్రభువుపట్ల వారి నిజమైన ప్రేమను చూపుటకు విఫలమయ్యారు. ఇది వారికి బాధను మరియు ఇబ్బందిని తరువాత కలుగజేసి యుండవచ్చును. అయితే యేసు వారి పొరపాట్లను మనస్సులో ఉంచుకొనలేదు. అయితే ఆయన వారికి ప్రత్యక్షమయ్యాడు,




**Statement about ownership and other particulars about the Newspaper Echo of His Call (Telugu) - Form IV (See Rule 8)**

| | | |
|---|---|---|
| 1. Place of Publication | : | **New No. 8 & 10, Old No. 18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai - 600 005.** |
| 2. Periodicity | : | **Monthly** |
| 3. Printer, Editor, Owner & Publisher | : | **S. Sam Selva Raj** (Same Address) |
| 4. Nationality | : | **Indian** |

I, **S. Sam Selva Raj** hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

March 2023 **S. Sam Selva Raj.**

వారిని ఆదరించాడు, శక్తివంతమైన అపొస్తలులుగా వారిని మార్చి వారి దు:ఖమును సంతోషముగా మార్చివేశాడు.

ప్రియమైన స్నేహితుడా, మీరు ప్రభువుయొక్క ప్రేమను అనేక సందర్భములలో మరియు అనేక మార్గములలో రుచిచూచినప్పటికి, మీ చిన్న సందేహములు, కోరికలు మరియు శరీరాశ ప్రభువు ప్రేమనుండి దూరము చేయలేదా? అధైర్యపడవద్దు, మీ తప్పులను ఒప్పుకొనుము మరల యేసు దగ్గరకు రమ్ము. మీ దు:ఖము సంతోషముగా మారును!

## దేవుని పిల్లలకు హెచ్చరిక!

కీర్తిశేషులైన నా కాపరియైన జి. సుందరమ్ గారు సంఘమునకు రెండు ఉత్తర్వులను ఇచ్చిన విషయమును నేను మీకు తెలియజేయుచున్నాను. ఒక వ్యక్తి దేవునితో సహవాసమును కాపాడుకొనుటచేత ప్రభువు యొక్క ఆనందమును ఏ విధముగా పొందు కొనగలడో ఆయన చెప్పారు.

ఏ దేవుని సేవకుడైన లేక సువార్తికుడైన ప్రపంచములో ఎక్కడికైనా వెళ్లవచ్చును. అయితే వారు త్రాడు యొక్క ఒక భాగమును నడుమునకు కట్టుకొని మరొక భాగమును ప్రభువు వారికిచ్చిన సంఘమునకు కట్టుకొనవలయును. మీకు ఆదివారము పరిచర్య పని లేకపోయినట్లయితే, మీరు ఖచ్చితముగా మీ సంఘమునకు హాజరుకావలయును, ఇతరులతో కలసి ప్రభువును ఆరాధించి ఓపికతో దేవుని మాటను స్వీకరించి లోబడాలి.

రెండవదిగా, మనలో ప్రతి ఒక్కరు పాపపు ఆలోచన, పాపపు అలవాట్లు, చెడు సంబంధములనుండి ఆయన కృపచేత విడుదల పొందారు. అయితే ఏ పాపము నుండి యైతే విడుదల పొందామో అదే పాపమునకు మరల వెళ్లకుండ మనము జాగ్రత్త తీసుకోవాలి. అవి మనపై దాడి చేసే అవకాశములు కలిగియున్నాయి. జాగ్రత్తగా ఉండాలి!

ఉదాహరణకు, మీరు బానిసత్వమునుండి మన ప్రభువైన యేసుక్రీస్తు కృపచేత విడుదల పొందినట్లయితే, మీరు మీ విడుదలను చాలా జాగ్రత్తగా కాపాడుకోవాలి. మీరు మత్తు పదార్థములను అమ్ము స్థలము దగ్గరకు చిల్లర కొరకు వెళ్ళకూడదు. అంతేకాకుండ, మీ పాత చెడు స్నేహితులనుండి పూర్తిగా విడుదల పొందాలి మరియు ఎన్నటికి అటువంటి సంబంధములు కలిగియుండకూడదు. మీ తీర్మానములో మీరు స్థిరముగా ఉన్నట్లయితే, మీరు విజయమును మరియు సంపూర్ణ సంతోషమును కలిగియుందురు.

## మగ్దలేనే మరియ మరియు వేరొక మరియ!



ఏడు దయ్యములచేత బాధింపబడిన మగ్దలేనే మరియ యేసుచేత విడుదలను పొందినది. ఈమె మరొక మరియతో కలసి యేసు శరీరము ఎక్కడైతే సమాధిచేయబడియున్నదో ఆ సమాధి దగ్గరకు వెళ్లినది. అక్కడ ఒక గొప్ప భూకంపము సంభవించినది, పరలోకమునుండి దేవదూత దిగివచ్చి ద్వారమునుండి రాయిని ప్రక్కకు తొలగించి దానిమీద కూర్చొని యుండెను (మత్తయి 28 : 2).



ప్రియమైన సహోదర, సహోదరి, ఒక రాయి అక్కడ ఉండవచ్చును- తీసివేయలేనివి మీ జీవితములో ఉండవచ్చును. కొన్నిసార్లు అవి మీ చేత లేక బలమైన మరియు ధనవంతులచేత కూడ తీసివేయబడలేవు. అయితే భయపడవద్దు, మార్గము లేని పరిస్థితుల మధ్యలో దేవుడు మార్గమును కల్పించును. అది దూరముగా ఉండకపోవచ్చును. మిమ్ములను కాపాడుటకు దేవుడు దేవదూతలకు ఆజ్ఞాపించును. దేవదూతలు మీకొరకు పనిచేయుచున్నాయి. మీ ఆశీర్వాదములకు ఏవైతే ఆటంకములుగా ఉన్నాయో వాటిని దేవదూతలు తొలగించివేస్తాయి మరియు ప్రభువు ఆశీర్వాదములను అనందించునట్లు చేయును మరియు దేవదూతలు ఆ రాళ్లమీద కూర్చుంటాయి.

...... తరువాయి భాగము 6వ పేజీలో

नहेम्याह बाइबल कॉलेज
रेसिडेन्शल कॉलेज, चेन्नई।
माध्यमः हिन्दी
सदस्यता के लिए पंजीकृत उम्मीदवार - ATA
सुविख्यात अंतर्राष्ट्रीय मसीही अगुवे तथा पिछले 53 वर्षों से सेवारत वरिष्ठ पासवान
सर्टिफिकेट इन थियोलॉजी – 1 साल
डिप्लोमा ऑफ थियोलॉजी – 2 साल
योग्यता 10 वी या अधिक
जल्दी करें!
Contact : The Chairman, Nehemiah Bible College.
10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA.
Phone : (+91-44) 2852 8282, Cell : (+91) 98410 71852 / 95661 31858
E.mail : sam@echoofhiscall.org / Website : www.echoofhiscall.org
★ ऑनलाइन कक्षाएं उपलब्ध हैं ★

GREAT COMMISSION PARTNERS

ECHO OF HIS CALL MINISTRIES
SINCE 1969

# యేసుక్రీస్తు యొక్క గొప్ప ఆజ్ఞను గైకొనుటలో పాలిభాగస్తులు



భరించుటకు (గలతీ 6:2), పాలుపొందుట (రోమా 12:13) మరియు ప్రజ్వలింప చేయుట (2తిమోతి 1:6)

ప్రార్థనా మనవులు

## మార్చి 19 2023 నుండి ఏప్రిల్ 18 2023 వరకు

(ఈ భాగమును బయటకు తీసుకొని, దానిని మడిచి మీ పరిశుద్ధ గ్రంథములో పెట్టుకొని ఎడతెగక ప్రార్థించండి)

# దేవుడు తన పనిలో ఉన్నాడు!

## స్తుతించుట కొరకు విషయాలు

| | |
|---|---|
| మార్చి 19 | : మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల, నెహెమ్యా బైబిల్ కళాశాల మరియు వేదాంత కరస్పాండెన్స్ కోర్సు కార్యక్రమములన్నిటిని బట్టి దేవుని స్తుతించుడి. |
| మార్చి 20 | : 16.01. 2023న నిర్వహించబడిన మా సంఘ పనివారి కూడికను దేవుడు ఆశీర్వదించినందుకు ఆయనను స్తుతించుడి. |
| మార్చి 21 | : ప్రతిధ్వనించుపిలుపు యూట్యూబ్ ఛానెల్‌ను నూతన సబ్‌స్క్రైబర్లతో ఆశీర్వదించినందుకు ఆయనను స్తుతించుడి. |
| మార్చి 22 | : మా పనివారియొక్క కుటుంబములపైన దేవుని ఆశీర్వాదములు కుమ్మరించబడినందుకు ఆయనను స్తుతించుడి. |
| మార్చి 23 | : ఎటువంటి డినామినేషన్ బేధము లేకుండ అన్ని సంఘములలో ఉన్న యౌవనస్థులు మరియు పిల్లల మధ్య ఉజ్జీవము కొరకు దేవుని స్తుతించుడి. |
| మార్చి 24 | : మిషనరీలు మరియు వారి కుటుంబములు మారుమూల ప్రాంతములలో దేవుని పనిలో ఉన్నందును బట్టి ఆయనను స్తుతించుడి. |
| మార్చి 25 | : భారతదేశము మరియు ఇతర దేశాలలోని అనేక ప్రదేశములకు మా సీనియర్ పాస్టర్ ప్రయాణము చేసి వాటిలో విజయమును పొందినందుకై దేవుని స్తుతించుడి. |
| మార్చి 26 | : మా ప్రార్థనా భాగస్వాములు, విశ్వాస భాగస్వాములు, జీవిత భాగస్వాములు, సబ్‌స్క్రైబ్ భాగస్వాములు, సువార్త భాగస్వాములు మరియు వారి కుటుంబములను దేవుడు ఆశీర్వదించినందుకు ఆయనను స్తుతించుడి. |
| మార్చి 27 | : 1969 నుండి మాసపత్రిక పరిచర్య విషయములో మా సమర్పణను దేవుడు ఆశీర్వదించినందుకు ఆయనను స్తుతించుడి. |
| మార్చి 28 | : మా సువార్త ముద్రణాయంత్రము, దానియొక్క శక్తివంతమైన పనివారు మరియు దానియొక్క నిరంతర కార్యమును బట్టి దేవుని స్తుతించుడి. |
| మార్చి 29 | : మా ప్రతిధ్వనించు పిలుపు ఉపసంపాదకులు మరియు వారి కుటుంబములను బట్టి దేవుని స్తుతించుడి. |
| మార్చి 30 | : మిషనరీలకు ప్రార్థన సహకారము మరియు ఆర్థిక సహకారమును అందించుటకు మమ్ములను బలపరచుచున్నందుకు దేవుని స్తుతించుడి. |
| మార్చి 31 | : ప్రపంచమంతట క్రైస్తవ సాహిత్యములను మరియు బైబిల్స్‌ను ముద్రించుటలో పాలుపంపులు పొందుచున్న ప్రజల అక్కఱలను తీర్చు విషయములో దేవుని స్తుతించుడి. |
| ఏప్రిల్ 01 | : వారి వ్యక్తిగత అవసరములు ఉన్నప్పటికి మా పరిచర్యలకు ఆర్థికముగా సహకరించు భాగస్వాములతో మమ్ములను ఆశీర్వదించినందుకు దేవుని స్తుతించుడి. |
| ఏప్రిల్ 02 | : మా సీనియర్ పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ మరియు వారి కుటుంబము దైవిక రక్షణ మరియు మంచి ఆరోగ్యమును బట్టి దేవుని స్తుతించుడి. |
| ఏప్రిల్ 03 | : క్రైస్తవ హిత బోధలమీద ఆధారపడిన మిషనరీలచేత ప్రారంభము చేయబడిన పాఠశాలలచేత ప్రపంచమును ఆశీర్వదించుచున్నందుకు దేవుని స్తుతించుడి. |

## ప్రార్థించుటకొరకు విషయాలు

| | |
|---|---|
| ఏప్రిల్ 04 | : ప్రపంచములోని సంఘములన్నిటిలో ఉజ్జీవము కొరకు ప్రార్థించుము. |
| ఏప్రిల్ 05 | : ఊహించని ప్రకృతి అపాయములనుండి కాపుదల కొరకు ప్రార్థించుము. |
| ఏప్రిల్ 06 | : మా ప్రధాన మరియు శాఖ సంఘములకు సంబంధించిన ప్రతిధ్వనించు పిలుపు యొక్క విశ్వాసులు మరియు వారి కుటుంబముల క్షేమము కొరకు ప్రార్థించుము. |
| ఏప్రిల్ 07 | : మా ప్రధాన మరియు శాఖ సంఘములలో మా శుభ శుక్రవారము మరియు ఈస్టర్ కార్యక్రమములను బట్టి దేవుని స్తుతించుడి. |
| ఏప్రిల్ 08 | : మా రెసిడెన్షియల్ మరియు సాయంకాల నెహెమ్యా బైబిల్ కళాశాల విద్యార్థుల యొక్క క్రమశిక్షణ మరియు సమర్పణ కొరకు ప్రార్థించుము. |
| ఏప్రిల్ 09 | : పిల్లలు మరియు యౌవనస్థులు, మత్తు పదార్థములనుండి విడుదల కొరకు ప్రార్థించుము. |
| ఏప్రిల్ 10 | : ప్రపంచములోని పిల్లలు మరియు యౌవనస్థులు చెడు అలవాట్ల విషయములో కాపుదల పొందునట్లు ప్రార్థించుము. |
| ఏప్రిల్ 11 | : మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల యొక్క 10వ తరగతి విద్యార్థులు ప్రభుత్వ పరీక్షల కొరకు సిద్ధపడుచున్నారు వారి కొరకు ప్రార్థించుము. |
| ఏప్రిల్ 12 | : ప్రపంచములో పిల్లలను అక్రమముగా రవాణా చేయుటను నిలిపివేసే విషయమై ప్రార్థించుము. |
| ఏప్రిల్ 13 | : 2023-2024వ అకాడమిక్ సంవత్సరమునకు గాను మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాలకు నూతన అడ్మిషన్ల విషయమై ప్రార్థించండి. |
| ఏప్రిల్ 14 | : మా నెహెమ్యా బైబిల్ కళాశాల గ్రాడ్యుయేషన్ కార్యక్రమము 2023 జూన్ 03వ తేదిన నిర్వహించబడు విషయమై ప్రార్థించండి. |
| ఏప్రిల్ 15 | : ఈ నెలలోని ఆర్థిక అక్కఱన్నిటిని బట్టి ప్రార్థించుము. |
| ఏప్రిల్ 16 | : మా రెసిడెన్షియల్ మరియు సాయంకాల నెహెమ్యా బైబిల్ కళాశాలయొక్క 2023-2024వ అకాడమిక్ సంవత్సరమునకు గాను అర్హులైన విద్యార్థుల ప్రవేశము కొరకు ప్రార్థించుము. |
| ఏప్రిల్ 17 | : మా సీనియర్ పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ తన యొక్క పలురకములైన పరిచర్యల విషయములో నూతన దర్శనములతో ఆశీర్వదించబడునట్లు ప్రార్థించుము. |
| ఏప్రిల్ 18 | : ప్రసిడెంట్లు, ప్రధానమంత్రులు, ముఖ్యమంత్రులు మరియు ప్రపంచములోని పార్లమెంటు సభ్యులందరి కొరకు ప్రార్థించుము. |

4వ పేజి తరువాయి భాగము..


మీరు దేవుని ఆశీర్వాదముల గడప యొద్ద ఉన్నారు. స్థిరులై ఉండుడి. మీదు:ఖములు అతి త్వరలో సంతోషముగా మారును!

## మన తప్పడు మూలసూత్రములు !

దేవుని పిల్లలారా, సంతోషముగా ఉండండి! మీ మార్గములకు ఏవి ఆటంకములుగా ఉన్నప్పటికి, మన ప్రభువైన యేసుక్రీస్తు వాటిని తీసివేయుటకు తగినంత శక్తిగలవాడు. మానవజాతిని ఆశీర్వదించు తాళపుచెవి ప్రపంచములోని ఏ మనుష్యుని యొద్ద లేదు. ఆ తాళపు చెవి కేవలము మన ప్రభువైన యేసుక్రీస్తుతో మాత్రమే ఉన్నది. మీ ఇబ్బందులన్నిటిని ఆయనకు తెలియజేయుము. మనము ఆయన యెదుటనుండి దూరముగా వెళ్లినట్లయితే, అది అనేక కష్టములను మరియు ఇబ్బందులను తీసుకొనివస్తుంది. మీలో కొందరు మీ వ్యక్తిగత జీవితములో మరియు దేవుని పరిచర్యలో వెనుకబడియుండవచ్చును. ఇది చాలా పెద్ద తప్పు. ప్రభువు నిన్ను దారిద్ర్యము మరియు అగాధములోనుండి లేవనెత్తి ఉన్నత స్థలములలో కూర్చుండబెట్టాడు. మీరు దీనిని ఏ విధముగా తృణీకరిస్తారు? పొరపాట్లను మరల మరల చేయకుండ ఉండుటకు జాగ్రత్త తీసుకొనుము. మారుమనస్సు పొందుము! అప్పుడు మీ దు :ఖములు సంతోషముగా మారును

## నశించినదానిని వెదకు ప్రభువు!

ప్రభువైన యేసుక్రీస్తు మూడవ దినమున సమాధిలోనుండి తిరిగి లేపబడ్డాడు. అయినప్పటికి ఆయన శిష్యులు వారి పాత పనులైన చేపలు పట్టుటకు వెళ్లారు. ఇది అర్థముకాని విషయము. అయినప్పటికి ప్రభువు తన ప్రేమను వారిపై చూపించుచున్నాడు.





చెప్పిన విధముగానే శిష్యులు తిబెరియ సముద్రములో చేపలు పట్టుటకు వెళ్లారు. పిల్లలారా, తినుటకు ఏమైనా ఉన్నదా? అని ప్రభువు తాను దర్శించిన సమయములో శిష్యులను అడిగాడు.

శిష్యులు వారి ప్రయత్నములు వారు చేసినప్పటికి, వారు ఒక్క చేపను కూడ పట్టుకొనలేకపోయారు. పరిచర్యను ప్రారంభము చేసి తరువాత దానిని విడిచి లోకపు పనులలో ప్రవేశించు వారిని నేను చూశాను వారు ఇందుకుగాను అనేక కారణములను చెప్పుదురు.

...... తరువాయి భాగము 9 వ పేజిలో


## నెహెమ్యా బైబిల్ రెసిడెన్షియల్ కళాశాల, చెన్నై.

Chepauk & Santhoshapuram, Chennai.

మీడియమ్: తమిళ్

సభ్యత్వముకొరకు రిజిస్టర్ చేసుకొన్న క్యాండిడేట్ ఏసియా థియాలజికల్ అసోసియేషన్ (ATA)
గడచిన 53 సంవత్సరములనుండి సీనియర్ పాస్టర్లు మరియు
అంతర్జాతీయ క్రైస్తవ నాయకులచేత గుర్తించబడినది

Certificate in Theology : One year
Diploma in Theology : Two years

అర్హత: 10వ తరగతి మరియు దానిపైన
అడ్మిషన్‌కొరకు త్వరపడండి!

Contact : The Chairman, Nehemiah Bible College.
10, MOHAMMED ABDULLAH 2ND STREET, BELLS ROAD, CHEPAUK, CHENNAI - 600 005, INDIA.
Phone : (+91-44) 2852 8282, Cell : (+91) 98410 71852 / 95661 31858
E.mail : sam@echoofhiscall.org / Website : www.echoofhiscall.org

## ప్రధాన కార్యాలయములోని మా పరిచర్యల కొరకు దయచేసి ప్రార్థించుము

1. ప్రార్థన కార్యక్రమము : 24 గంటలు
2. బైబిల్ కోర్- బైబిల్ కరస్పాండెన్స్ కోర్సులు : ఇంగ్లీషు, తమిళ్ మరియు హింది
3. ప్రతిధ్వనించు పిలుపు : మాస పత్రికలు
   ఇంగ్లీషు, తమిళ్, మళయాళమ్, తెలుగు, హింది, కన్నడ, మరాఠి, గుజరాతి, బెంగాలి, ఒడియా, నేపాలి, అస్సామెసె, పంజాబి, ఉర్దు, సిన్హ ల మరియు ఆఫ్రికన్
4. నెహెమ్యా బైబిల్ కళాశాలలు ( రెండు కేంద్రాలు) ( సాయంకాల మరియు రెసిడెన్షియల్)
5. వేదాంత కరస్పాండెన్స్ కోర్సులు : ఇంగ్లీషు మరియు తమిళము
6. సువార్త భాగస్వాములు (పాస్టర్ల నెట్‌వర్క్)
7. శిక్షణ కార్యక్రమములు
8. క్రూసేడులు
9. సాహిత్యమును పంచుట మరియు దానిని కొనసాగించుట
10. సువార్త ముద్రణా యంత్రము : ప్రచురణలు
11. సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల : గ్రామ ఆంగ్ల ఉన్నత పాఠశాల
12. సండేస్కూల్స్ : ఆదివారము ఉదయము 8:30 నుండి సాయంకాలము 4 వరకు
13. తమిళ కార్యక్రమములు : ఆదివారము ఉదయము 8 నుండి 10 వరకు
14. హిందీ కార్యక్రమములు : ఆదివారము సాయంకాలము 4 గంటలకు
15. తెలుగు కార్యక్రమము : ఆదివారము సాయంకాలము 5 గంటలకు
16. ఇంగ్లీషు మరియు తమిళ కార్యక్రమము : ఆదివారము సాయంకాలము 6 గంటలకు
17. పాస్టర్ల కౌన్సిలింగ్ : ఆదివారము సాయంకాలము 4 గంటలకు
18. స్త్రీల ప్రార్థన : బుధవారము సాయంకాలము 5:30 గంటలకు
19. వారపు మధ్యలో బైబిల్ అధ్యయనము : బుధవారము సాయంకాలము 6:30 గంటలకు
20. పురుషుల ప్రార్థన : శుక్రవారము సాయంకాలము 7 గంటలకు
21. శిష్యత్వపు సమావేశము : శనివారము సాయంకాలము 6 గంటలకు

## ప్రతిధ్వనించు పిలుపు యొక్క పోస్టల్ కోర్సులు

**భారతదేశములో ఉన్న అభ్యర్థులకు మాత్రమే**

### 1. బైబిల్ కోర్

నూతనక్రైస్తవులకు మరియు క్రైస్తవేతరులకు పరిశుద్ధగ్రంథ సత్యములు అనే ప్రాథమిక సత్యములు అను దానిమీద వేము పోస్టల్ కోర్సును సమర్పించుచున్నాము. ఇంగ్లీషులో-57 పేజీలు, హిందీ-76 పేజీలు మరియు తమిళములో 96 పేజీలు కలవు. మీ కొరకు నూతన జీవము అనే టైటిల్ కలిగిన కోర్సు పుస్తకమును మీరు పొందుకుందురు. ఈ కోర్సు పూర్తయిన తరువాత, మీకు సర్టిఫికెట్ ఇవ్వబడుతుంది. ఖచ్చితమైన ఫీజు అంటు ఏమి లేదు. మీరు ఆశీర్వదించబడుదురు!

### 2. వేదాంత దూరవిద్య

అడ్వాన్స్‌డ్ దూర విద్య వేదాంత కరస్పాండెన్స్ కోర్సుగా పిలువబడి అందుబాటులో ఉన్నది. ఇది ఇంగ్లీషులో -537 పేజీలు మరియు తమిళములో -652 పేజీలు కలిగియున్నది. ఈ కోర్సు పాస్టర్లకు, సువార్తికులకు, క్రైస్తవ నాయకులకు మరియు సామాన్య ప్రజలకు అనగా దేవుని పరిచర్య చేయుటకు ఎవరైతే ఆశకలిగియున్నారో వారికి అందుబాటులో ఉన్నది! ఈ కోర్సునకుగాను 1,000 రూపాయలు తీసుకొనబడును. 149 అధ్యాయములతో 7 పుస్తకములు సరఫరా చేయబడతాయి. సర్టిఫికెట్ ఇన్ మినిస్ట్రీ అవార్డుగా ఇవ్వబడుతుంది. దేవుడు మిమ్ములను ఆశీర్వదించునుగాక!

మరిన్ని వివరములకు, మాకు వ్రాయండి.

**The Chairman, Nehemiah Bible College,**
Echo of His Call, Post Box 2957
CHEPAUK, CHENNAI - 600 005.
Ph.: (044) 2852 8282, 2852 9293, 2854 7766,
Cell : 98410 71852, 95661 31858
E.mail : biblecor@yahoo.co.in

## ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికను ఉచితముగా పొందు ఒక మంచి అవకాశము

మీ స్నేహితులు మరియు బంధువుల చిరునామాలను మీరు మాకు పోస్టు, ఉత్తరము, ఈ- మెయిల్, వాట్సాప్ లేక ఫోన్ ద్వార పంపగలిగినట్లయితే, మేము వారికి ఉచితముగా ప్రతినెల ప్రతిధ్వనించు పిలుపు మాస పత్రికను పంపిస్తాము.

## పన్ను మినహాయింపు

పేద మరియు అనాద పిల్లలకు ఉచిత విధ్యనందించుటకు, విధవరాండ్రకు, ఎటువంటి ఆధారంలేని అనేకమందికి ఆహారము, దుస్తులు మరియు నివాసంవంటి కనీస వసతులను అందించుచున్న మా ప్రేమపూర్వక పరిచర్యలో మీరును పాలుపంచుకోవచ్చు. ఈ పనిలో మాకు సహాయపడుటకుగాను మాకు విరాళాలు పంపదలచిన వ్యక్తి లేక సంస్థకు 80జి ఆదాయపు పన్ను చట్టంక్రింద పన్నుమినహాయింపు లభిస్తుంది. మీరు పంపిన విరాళాలకు అధికారిక రశీదు అందజేయబడుతుంది. **"ECHO OF HIS CALL EDUCATIONAL TRUST"** అను పేరుతో డి.డి. లేదా చెక్కును పంపగలరు.

| | | |
|---|---|---|
| Account Name | : | ECHO OF HIS CALL EDUCATIONAL TRUST |
| Account Number | : | 1023 2923 805 |
| Bank Name | : | STATE BANK OF INDIA |
| Branch | : | TRIPLICANE, CHENNAI - 600 005 |
| IFSC Code | : | SBIN 0000249 |
| SWIFT Code | : | SBI NIN BB 455 |



# దీన స్థితి నుండి ఉన్నత స్థితిలోనికి

# PIT TO PALACE

(పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారి జీవిత అనుభవములు)

చదువువాడు గ్రహించును గాక (మత్తయి 24:15)

# దైవ దర్శనము!

దేవుని కృపచేత, 1971వ సంవత్సరములో, చెన్నైలోని చేపాక్‌లో నివసించుచున్న క్రైస్తవేతరుల విషయమై ప్రభువు నాకు భారమును ఇచ్చాడు. ఈ ప్రదేశములో నివసించు ప్రజలు మంచి ప్రజలు మరియు దేవునియందు అధిక భక్తిని కలిగినవారు. వారు కష్టపడి పనిచేయువారు మరియు వారు రాత్రింబగళ్లు పనిచేయువారు. చేపాక్ అనేక పేరుగాంచిన స్థలములను కలిగియున్నది, అనేక సినిమా థియేటర్లు, క్రికెట్ స్టేడియమ్, పోలీస్ స్టేషన్ అను వాటిని కూడ కలిగియున్నది. అందమైన మెరీనా బీచ్ కూడ ఉన్నది ఇది ప్రపంచములోనే అతిపెద్దదైన 2వ బీచ్. ఇది కామరాజర్ రోడ్డునందు ఉన్నది, దీనికి రాయల్ రోడ్డు అని కూడ పేరు ఉన్నది. తీరికలేని, చాలా పెద్దదైన మరియు ఎక్కువ పేరుగాంచిన పర్వతపు రోడ్డు ఉన్నది, ప్రస్తుతము ఇది అన్నా సలైగా పిలువబడినది, సెక్రెటరియేట్, అత్యంత ప్రాముఖ్యమైన ఎగ్మోర్ రైల్వే స్టేషన్ మరియు సెంట్రల్ స్టేషన్, అనేక ప్రభుత్వ కార్యాలయములు, కూవమ్ నది, ప్రసిద్ధిగాంచిన సాంథోమ్ చర్చి, ప్రసిడెన్సి కళాశాల, అన్నా మెమోరియల్ బిల్డింగ్ అను మొదలగునవి ఉన్నాయి. ఇది పాత చెన్నైలో (మద్రాస్) ప్రాముఖ్యమైన భాగము. ఈ ప్రదేశములోని చాలా పేదవారు మరియు చాలా ధనవంతులు మరియు విధ్యావంతుల యొక్క ఆత్మ సంబంధమైన జీవితము పట్ల నేను ఎంతగానో భారము కలిగియుంటిని.

కాబట్టి, నేను ప్రతి రాత్రి 8 గంటలనుండి 10 గంటలవరకు ప్రార్థించుటకు ప్రారంభము చేశాను. ఈ కార్యమును నాతో కలసి దేవుని సేవచేయుచున్న ఇద్దరితో ప్రారంభము చేశాను. వారిలో ఒకరు సహోదరుడు. ఐ. చంద్ర సింగ్, ఈయన ప్రస్తుతము పాండిచేరినందు పారిశ్రామికవేత్తగా ఉన్నాడు. మరొక సహోదరుడు. ఐ. మోజెస్ పాకియ మణి. ఈయన ప్రస్తుతము చెన్నైనందు పేరుగాంచిన వ్యాపారవేత్త. మేము మోకరించి మహాత్మాగాంధీ విగ్రహము వెనుక ప్రార్థించేవారము. సినిమాలు ప్రజలను ఎంతగానో ప్రభావితము చేసి లోకములో మునిగిపోయేటట్లు చేశాయని మేము గ్రహించి, దేవుడు అన్ని సినిమా థియేటర్లను మూసివేయాలని ప్రార్థించాము.

ఎంతటి ఆశ్చర్యము! నిజముగా నేను ప్రకటించుచున్నాను! ప్రభువైన దేవుడు మా ప్రార్థనలకు జవాబును ఇచ్చాడు. కొన్ని థియేటర్లు అనగా పారగాన్ థియేటర్, స్టార్ థియేటర్, ఎల్ఫిన్‌సన్ థియేటర్, దేవి థియేటర్, శాంతి థియేటర్. అన్న థియేటర్, చిత్ర థియేటర్ అను మొదలగునవి మూసివేయబడ్డాయి. కాబట్టి, సినిమాలు చూచుటకు ఎంతో ఆసక్తి ఉన్న ప్రజలకు మరియు శరీరానుసారమైన జీవితములను జీవించుచున్న వారికి సువార్తను మేము ప్రకటించగలము. వారిలో అనేకులు యేసును అంగీకరించి మరియు పరిశుద్ధ జీవితములను జీవించుటకు ప్రారంభము చేశారు. అయితే ఈ ప్రదేశములో ఏ ఒక్క సంఘము కూడ ఉండేది కాదు. ఇక్కడ నూతన విశ్వాసులను నడిపించుటకు ఏ సంఘము ఉండేది కాదు. ఈ ప్రదేశములో సంఘము కలిగియుండుట అసాధ్యము అని మేము ఆలోచించియుంటిమి. 1980వ సంవత్సరములో, భారతదేశములోని చేపాక్‌నందు దేవుని సంఘము యొక్క శాఖను ప్రారంభము చేయుటకు దేవుడు మమ్ములను బలపరచాడు. అయితే ఆదివారములలో జీవముగల దేవుని ఆరాధించుటకు వచ్చు విషయములో ఎవరు సాహసము చేసేవారు కాదు. నా భార్య మరియు శిశువుగా ఉన్న నా కూతురు మరియు నేను మాత్రమే దాదాపు 5 సంవత్సరములు దేవుని ఆరాధించాము. నేను సంగీత సాధనమును వాయించుచు మరియు బోధించేవాడిని. ఇందుకుగాను నేను ఎంతో ఇబ్బందిని ఎదుర్కొన్నాను.

ఒకరోజు ఉదయము 8 గంటలకు, నేను సంఘముగా కూడుకొను స్థలము ఉన్న ప్రదేశమును శుభ్రము చేశాను మరియు కార్యక్రమమును ప్రారంభము చేయాల్సి ఉండినది. నేను కార్యక్రమమును నిర్వహించుటకు సిద్ధపరచినప్పటికి, ఎవరు హాజరు కారు అనే ఆలోచనతో నేను అధైర్యపడ్డాను. కాబట్టి, నేను నా గదిలో విశ్రాంతితీసుకోవాలని కోరుకొని అక్కడికి వెళ్లి నా కన్నులను మూసుకున్నాను. నేను నిద్రించలేకపోయాను. నేను ఒక రకమైన దర్శనములోనికి వెళ్లి ఒక కలను చూశాను.

నేను నా కలలో, నా ఇల్లు పూర్తిగా ప్రకాశవంతమైన దీపములతో అలంకరించబడటమును చూశాను. నేను నా ఇంటిలో పరిమళ వాసనను గ్రహించగలిగాను. అకస్మాత్తుగా 50 సంవత్సరముల మనిషి ఆరాధనకొరకు నేను సిద్ధపరచిన స్థలములో ప్రవేశించాడు. ఆయన దీపములు మరియు ఫాన్స్ అన్నింటిని ఆన్ చేశాడు. తరువాత ఆయన మోకరించి నెమ్మదిగా ప్రార్థించుటకు ప్రారంభము చేశాడు. తరువాత ఆ స్థలము ప్రజలతో నిండియుండుటను నేను చూశాను.



*Rev. Dr. Bevin Lawrence & Mrs. Serena Bevin*

నేను లేచి త్వరగా, నా భార్యను మరియు కూతరుని పిలిచి మన సంఘములో ప్రార్థించుటకు ఎప్పుడు ప్రారంభము చేశాము అని అడిగాను. అక్కడ అప్పటికే ప్రార్థించుచున్న వ్యక్తి అదృశ్యమైనట్లు నేను గ్రహించాను. నా భార్య మరియు నేను మా పాపములను ఒప్పుకొని కార్యక్రమమును ప్రారంభము చేశాము.

కొన్ని నిమిషములలో, అక్కడ ఒక సహోదరుడు మరియు ఆయన భార్య మరియు వారి కుమారుడు అను వీరందరు తెల్లని వస్త్రములలో వచ్చి మాతో కూడ కలసి మోకరించి ప్రార్థన చేశారు. ఈ సహోదరుడు ఎవరనగా. డాక్టర్. బెవిన్ లారెన్స్, ప్రస్తుతము ఈయన విస్తారమైన సేవను చేయుచున్నాడు మరియు తన ప్రధానకార్యాలయమును కొడైకెనాల్ నందు కలిగియున్నాడు. ఈయన మెడికల్ డాక్టర్ మరియు బిషప్‌గా ఉన్నాడు. ఆయన భార్య శ్రీమతి. సెరెనా బెవిన్, ప్రతిధ్వనించుపిలుపు మాసపత్రిక యొక్క ఉపసంపాదకురాలైయున్నది. ఇద్దరు కలసి విస్తారమైన పరిచర్యను చేయుచున్నారు.

ఆ దినమునుండి, ప్రజలు వచ్చిన రాకపోయినను సమయానికి నా సంఘ కార్యక్రమములను నేను ప్రారంభము చేయుదును. నాతో కలసి పనిచేసే వారందరికి మరియు కళాశాల విధ్యార్థులకు నేను దీనిని చెప్పుదును. దేవుడు దయాళుడు.

6వ పేజి తరువాయి భాగము

అయితే వారి ముగింపు చాలా భయంకరముగా ఉంటుంది. ఎవరు కూడ అటువంటి పొరపాట్లలో జీవించకూడదు.

ప్రభువు వారికి చేపలు పట్టుటకు కావలసిన సూచనలను ఇచ్చారు, వారు వాటిని ఆచరించారు. ఆయన హెచ్చింపబడిన రక్షకుడైన యేసుక్రీస్తు! ఉన్నతమైన పిలుపుచేత, ఆయన మిమ్ములను ఎన్నుకొని మీకు వరములను మరియు తలాంతులను ఇచ్చి లేవనెత్తాడు. మీ ప్రార్థనలచేత ఎన్ని దయ్యములు వెళ్ళగొట్టబడ్డాయి? బాగుకానటువంటి ఎన్ని రోగములు మీ చేత బాగుచేయబడ్డాయి? కొన్ని సమస్యలు లేక కొన్ని లోక ఆశలచేత మీరు దేవుని ప్రేమనుండి వేరైపోయారా?

## కొంచెముసేపు మీ జీవితమును గూర్చి ఆలోచించుము!

మీ పిల్లలను మరియు ఇతరులను తాకిన సమస్యలనుండి దేవుడు మిమ్ములను ఏ విధముగా విడిపించాడు? మీరు రోగము, ఓటములు, కష్టములచేత బాధింపబడు చున్నప్పుడు, దేవుడు ఏ విధముగా తన సూచకక్రియలచేత మిమ్ములను విడిపించాడో జ్ఞాపకము చేసుకొనుము. దీని అర్థము దేవుడు మీతో ఉండి మీ పట్ల దయకలిగియున్నాడని కాదా? ఆయన సహాయమును మీరు ఒకసారి అనుభవించినట్లయితే, దయచేసి ఆయనను విడిచిపెట్టవద్దు మరియు మీ జీవితములో ఆయనకు మొదటి స్థానమును ఇమ్ము. మీ దు:ఖము సంతోషముగా మారును.

మనము ప్రతిదినము మన జీవితములలో అనేక తుపానులను ఎదుర్కొంటాము. ఆ తుపానులు అనేక దిక్కులనుండి వస్తాయి, అనేకులైన ప్రజలనుండి మరియు వేరు వేరు వేగములతో వస్తాయి. మనము తుపాను, గాలి, సుడిగాలి మరియు టోర్నాడో అను వాటిచేత ఎదుర్కొనబడ్డాము. తుపాను మాదిరిలను




మనము చూద్దాము, అవి మనలను తాకినప్పుడు, ఎటువంటి గాయములను అవి మన జీవితములో చేయును? దేవుని శక్తిచేత మనము ఏ విధముగా వాటిని జయించగలము.

పరిస్థితి దారుణముగా మార్పు చెందకమునుపే మనము మన కార్యమును ప్రారంభము చేయాలి. దాడి మరియు పరిస్థితి మన చేతిని దాటి వెళ్లుట అను ఈ రెండు కార్యములకు మధ్య మనకు కొంత సమయము ఉన్నది. ప్రతిదానిని మన చేతి క్రిందికి తీసుకొనివచ్చుటకు దేవుడు తగినంత తన కృపను మనకు ఇచ్చుటలో ఆయన దయాళుడు. దేవుడు మనము ఆ పరిస్థితులను బుద్ధి మరియు శ్రద్ధతో వ్యవహరించ వలసియున్నది అని కోరుకొనుచున్నాడు. మన మనస్సులో ఎదురయ్యే విషయాలు మరియు ప్రజలచేత మన దగ్గరకు వచ్చే సమస్యలను నేను ఇక్కడ తుపాను అని పిలుస్తున్నాను. తుపాను అధికమవుచున్నదని మనము గ్రహించుచున్న సమయములో మనము తీసుకోవలసిన సురక్షితమైన జాగ్రత్తలు తీసుకొన కపోతే మనము మునిగిపోతాము. ఇందుకోసమే యోహాను సువార్త 9:4వ వచనములో మన ప్రభువైన యేసుక్రీస్తు రాబోవు రాత్రిని గురించి మాట్లాడాడు. అది సమీపించకమునుపే ప్రభువు తన పనిని పూర్తిచేయుటకు కోరుకున్నాడు. ఆయన ఈ విధముగా చేశాడు. సాతాను ఎవరిని మ్రింగుదునా అని వెదకుచు తిరుగుచున్నాడు (1పేతురు 5 : 8). దేవుడు మీ జీవితము మీద పూర్తిగా నియంత్రణ కలిగియున్నాడని మనస్సులో అణుకొని మీ సవాళ్లను ఎదుర్కొనాలి. కోపపడవద్దు. బాధపడవద్దు. అన్ని పరిస్థితులలో దేవుని సంతోషపెట్టుము. దేవుని వాగ్దానములను మరల మరల జ్ఞాపకము చేసుకొనుము. దేవుడు నాతో ఉన్నాడు మరియు నా కొరకు ఉన్నాడు. నేను అన్ని పరిస్థితులను జయించుదును. పరలోకపు దేవుడు మిమ్ములను ఆశీర్వదించు నుగాక!

*************

## ప్రత్యేక ప్రకటన

మేము గౌరవముగా పనిచేయు ప్రతినిధుల అవసరతను కలిగియు న్నాము.

సిన్హల, నేపాలి, ఉర్దు మరియు ఆఫ్రికన్స్ భాషలలో ముద్రించబడిన ప్రతిధ్వనించు పులుపు యొక్క మాసపత్రికను చదువు వారు గణనీయ ముగా తగ్గుచున్నట్లుగా మేము ఆలస్యముగా కనుగొన్నాము. మా స్నేహితులను మేము పోగొట్టు కోవడము మరియు వారు వారి స్థలములను ఒకచోట నుండి మరియొక చోటికి మార్చడము అను కారణములచేత ఈ పరిస్థితి చోటుచేసికొని ఉండవచ్చునని మేము భావించుచున్నాము. మేము అనేకమంది చదువరులను కలిగి యుండుటకు మార్గములను మరియు సాధనములను గురించి ఆలోచించు చున్నాము.

మా ప్రయత్నములో భాగముగా, మేము నేపాలి, ఉర్దు, సిన్హల మరియు ఆఫ్రికన్లు అను మొదలగు చదువరులనుండి గౌరవముగా పనిచేయు ప్రతినిధులకొరకు అభ్యర్థించు చున్నాము. ఈ ప్రతినిధులను క్రింది పనులకొరకు అవసరతగా కలిగియు న్నాము.

1.వారి స్వంత భాషలో మాసపత్రికను చదివే చదువరుల సంఖ్యను విస్తరింప జేయుట కొరకు

2.వారి స్వంత దేశములలో మరియు ప్రాంతములలో ఎక్కువ ప్రతులను ముద్రించి వాటిని చదువరులకు అందించు పనికి అనేకులు ముందుకు వచ్చుటకు

3.ప్రతులను తీసుకొని వాటిని కుటుంబ ములకు మరియు స్నేహితులకు పంచుట కొరకు నూతన వ్యక్తులచిరునామాలు మాకు కావలయును. ఈ పనిని చేయుటకు కొంతమంది గౌరవముగా పనిచేయువారిని లేవనెత్తుటలో మాకు సహా యము చేయుటకు.

RNI.No.63655/95, Postal Regn.No.TN/CH/(C)/193/21-23 WPP.No.TN/PMG(CCR)/WPP-217/21-23

## Echo of His Call

**యూట్యూబ్**

దయచేసి సబ్‌స్క్రైబ్ చేయుము

మీకు సమయము దొరికినప్పుడు మా ప్రతిధ్వనించుపిలుపు యూట్యూబ్ చానల్‌ను చూచి సబ్‌స్క్రైబ్ చేయుము.

కృతజ్ఞతలు

- సంపాదకుడు.

## OUR BANK DETAILS:

### *1. Bank : State Bank of India*

Branch : **Triplicane, Chennai-5**
Name : **S. Sam Selva Raj**
A/C No. : **1023 2934 679**
IFSC : **SBIN 00 00 249**
SWIFT CODE : **SBI NIN BB 455**

### *2. Bank : ICICI Bank*

Branch : **Anna Salai, Chennai-6**
Name : **Echo of His Call**
A/C No. : **6038 0502 2319**
IFSC : **ICIC 000 6038**

### *3. Bank : State Bank of India*

(This Account is for Tax Exemption for Indians only )

Branch : **Triplicane, Chennai-5**
Name : **Echo of His Call Educational Trust**
A/C No. : **1023 2923 805**
IFSC : **SBIN 00 00 249**

**Google Pay: 98410 71858**
**PayPal : SAM SELVA RAJ**

*****

**E.mail : sam@echoofhiscall.org**

## ప్రతిధ్వనించు పిలుపు

**16 భాషలలో మాసపత్రికలు, బైబిల్ కళాశాలలు, పోస్టల్‌కోర్సులు, సంఘస్థాపన, గ్రామ ఆంగ్ల ఉన్నత పాఠశాల, సువార్త ముద్రణాయంత్రము, క్రూసేడులు, సదస్సులు, సామాజికసేవలు మొదలగునవి.**

**సంవత్సరపుకాలపు చందా : రూ॥ 100/-   జీవితకాలపు చందా : రూ॥ 2000/-**

ప్రతిధ్వనించు పిలుపు పలురకముల కార్యక్రమాలు మీవంటి దేవుని బిడ్డలు ధారాళముగా పంపిన విరాళములు మరియు స్వేచ్ఛ అర్పణలతో కొనసాగించబడుచున్నది. ప్రతిధ్వనించు పిలుపునకు మరియు దాని కార్యక్రమములకు ప్రభువు మిమ్మును నడిపించిన విధముగా మీరు సహాయము చేయవచ్చు. సువార్త అందని ప్రదేశములకు సువార్త అందించుటకు మరియు సంఘములను స్థాపించుటకు మేము మీ సహాయమును కోరుచున్నాము.

ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక క్రమంతప్పకుండా పొందుకోవాలంటే మాకు వ్రాయండి మీరు మీ చిరునామా, ఈ-మెయిల్ మార్చినప్పుడెల్లా పాత మరియు క్రొత్త చిరునామాలు మాకు తెలియజేయండి.

16 భాషలలోని ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక మా వెబ్‌సైట్‌లలో కూడ అందుబాటులో ఉన్నది. మీరు అందులోనికి వెళ్ళి చదువగలరు మరియు డౌన్‌లోడ్ చేసుకొని చదివి ఆశీర్వాదము పొందగలరు.

మీ ఉత్తరములు, ప్రార్థనామనవులు మరియు మీ ఆర్థిక సహాయములు (మనియార్డర్స్, చెక్స్ లేక డిమాండ్ డ్రాఫ్ట్స్, నెఫ్ట్, పే పాల్ ( శ్యామ్ సెల్వ రాజ్, sam@echoofhiscall.org ) ఫోన్‌పే (98410 71858), గూగుల్‌పే (98410 71858), వెస్టరన్ యూనియన్, మనిగ్రామ్, మొదలగునవి) దయచేసి ప్రతిధ్వనించుపిలుపు అను క్రింది చిరునామాకు పంపించగలరు.

దయచేసి మీ ల్యాండ్‌ఫోన్ / సెల్‌ఫోన్ సంఖ్యలను మరియు ఈ-మెయిల్ చిరునామాలను నవీకరణ కొరకు పంపించుము.

Our address :

**ECHO OF HIS CALL**
10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA
PH: (+91-44) 2852 8282, 2852 9293, 2854 7766/ Cell: (+91) 98410 71852, 95661 31858 / E.mails: sam@echoofhiscall.org / biblecor@yahoo.co.in
Websites: www.echoofhiscall.org / www.stpaulsmatriculation.com

**YOU CAN SEND YOUR DONATION ONLINE ALSO**

**Regd. with the RNI under No . 63655/95**
**Licenced to post without pre-payment**
**Postal Regn. No. TN/CH (C) /193/21-23**
**Licence No. WPP. No. TN/PMG (CCR)/WPP-217/21-23**
**Date of Publication: First week of every month**
**Date of Posting : 5th & 6th of every month Posted at "Egmore RMS / 1 Patrika Channel"**
on 6th MARCH, 2023
**If un-delivered please return to:**
**ECHO OF HIS CALL (TELUGU)**
**P.O. Box No. 2957, Chepauk, Chennai - 600 005, INDIA.**
**Phone: (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766**

*JESUS LOVES YOU!*

**To**

*GOD BLESS YOU!*

Owned and published by **S. Sam Selva Raj** from New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005 and printed by **S. Sam Selva Raj** at **Echo of His Call Printers,** New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005. Editor: **S. Sam Selva Raj.**